# లోక్‌సత్తా పార్టీ
# రిసోర్స్ పర్సన్లు-వివరించాల్సిన అంశాలు

**I నూతన రాజకీయ సంస్కృతి**

**ఎ) ప్రస్తుత రాజకీయ సంస్కృతిలోని లోపాలు**

- రాజకీయం ధనరాజకీయం అయింది. వ్యాపారం అయింది, అవినీతిమయం అయింది.
- అధికారదాహం, కేంద్రీకృతపాలన, ప్రజలకు దూరమైన పాలన
- పాలకులు ప్రభువులవుతున్నారు-పారదర్శకత, జవాబుదారీతనం లేని పాలన
- పదవి చుట్టూ తిరుగుతున్న రాజకీయం-ప్రజల సమస్యల్ని విస్మరిస్తున్నది.

**బి) నూతన రాజకీయ సంస్కృతి**

- ధన రాజకీయాన్ని జన రాజకీయం చెయ్యాలి

  రాజకీయం వ్యాపారానికి బదులు సమాజసేవ చేసే పవిత్ర వ్యాసంగం

  ఓట్లు కొనడానికి మద్యం పోయ్యడానికి కోట్లు ఖర్చుపెట్టడం తిరిగి కోట్లు దండుకునే అవినీతి రాజకీయానికి దూరంగా వుండడం
- ప్రజల సొమ్ము, ప్రజల అధికారం తిరిగి ప్రజలకు అందించాలి.

  ఇంటిముందు ప్రభుత్వం-కంటిముందు పాలన

  ప్రజల సొమ్ము ప్రజల కళ్లముందు, వారి అవసరాలు తీర్చడానికి ఖర్చు కావాలి.

  ప్రతి జిల్లాకి ప్రభుత్వం -ప్రతి గ్రామానికి/మండలానికి/పట్టణానికి స్థానిక ప్రభుత్వాలు ఏర్పడాలి.
- పాలనలో పూర్తిగా జవాబుదారీతనం-పారదర్శకత రావాలి.
- రాజకీయం సమాజహితాన్ని కోరేదిగా మార్చాలి.

  విద్య, ఆరోగ్యం అందించడం వివక్షతల్ని తొలగించడం రాజకీయం లక్ష్యం కావాలి.

# లోక్‌సత్తా పార్టీ - కొత్త తరహా పార్టీ

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు పాలకులు సేవకులు మాత్రమేనన్నది లోక్‌సత్తా నినాదం అయినట్లే, లోక్‌సత్తా పార్టీలో క్రియాశీల సభ్యులు విధాన నిర్ణేతలుగా - నాయకులు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు.

**1. లోక్‌సత్తా పార్టీ సభ్యుల పార్టీ :** ధన రాజకీయన్ని జనరాజకీయం చెయ్యడానికి నిబద్ధతగల క్రియాశీల సభ్యుల పార్టీగా వుంటుంది. ఈ మేరకు క్రియాశీల సభ్యులకు విధిగా రాజకీయ శిక్షణతో పాటు ప్రవర్తనా నియమావళిని నిర్దేశించారు. క్రియాశీల సభ్యులు విధిగా పార్టీ కార్యకలాపాలలో పాలు పంచుకోవాలి. పార్టీకి తన ఆదాయంలో కొంత శాతం విరాళంగా ఇవ్వాలని నిర్దేశించారు. లోక్‌సత్తా పార్టీ పూర్తిగా సభ్యుల మీద ఆధారపడే పార్టీగా వుంటుంది. నిబంధనావళి ప్రకారం గ్రామ/వార్డు స్థాయి శాఖల నాయకత్వాన్ని అందరు సభ్యులూ ఎన్నుకుంటారు. మండల/పట్టణ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో సమన్వయకర్తల్ని ఆ పార్టీ క్రియాశీల సభ్యులంతా ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. సమన్వయకర్తలు పార్టీకి సారధులుగా వుంటారు.

రీకాల్ పద్ధతి : పార్టీ నాయకత్వ స్థానాలలో ఎంపికైన వారు సభ్యుల విశ్వాసాన్ని కోల్పోతే వారిని వెనక్కి పిలిచే పద్ధతిని నిబంధనావళిలో నిర్దిష్టంగా ఏర్పాటు చేశారు.

**2. ప్రత్యేక ఎన్నికల అథారిటీ :** లోక్‌సత్తా పార్టీకి ప్రతి మూడేళ్ళకు సంస్థాగత ఎన్నికలు సకాలంలో సక్రమంగా నిర్వహించడానికి వీలుగా ఒక స్వయంప్రతిపత్తిగల ఎన్నికల అథారిటీలు రాష్ట్రస్థాయినుండి మండలస్థాయి వరకు ఏర్పడతాయి.

పార్టీ కమిటీలు, నేతల ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేకుండా గడువు ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించే అధికారాన్ని ఈ ఎన్నికల సంస్థ కలిగి వుంటుంది. మండల/పట్టణస్థాయి క్రియాశీల సభ్యుల నమోదు ఈ ఎన్నికల అథారిటీ చేపడుతుంది. సాధారణ, క్రియాశీల సభ్యుల జాబితాలను ఈ సంస్థ నిర్వహిస్తుంది. ఆ జాబితాల ప్రాతిపదిక మీద పార్టీలో ఎన్నికలు జరుగుతాయి.

రహస్యబాలట్ : అన్ని స్థాయిలలో ఎన్నికలు రహస్యబాలట్ పద్ధతి మీదే జరుగుతాయి.

**3. పార్టీలో స్వయందిద్దుబాటు ఏర్పాట్లు :** నూతన సంస్కృతికి అనుగుణంగా వ్యవహరించడానికి, అవాంఛనీయశక్తులు చొరబడకుండా వుండడానికి, వీలుగా స్వయంప్రతిపత్తి గల క్రమశిక్షణా సంస్థలు కూడా రాష్ట్రస్థాయినుండి మండల / పట్టణస్థాయి వరకు వుంటాయి. పార్టీ క్రియాశీల సభ్యుల మీద, నాయకత్వం మీద, ప్రజల నుండి సభ్యులనుండి వచ్చే ఫిర్యాదులతోపాటు పత్రికలలో వచ్చే వార్తలను కూడా పరిగణనలోకి తీసుకుని విచారించి తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారాన్ని ఈ క్రమశిక్షణా సంస్థకు కల్పించారు.

**4. అభ్యర్థుల ఎంపిక సభ్యులదే :** ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అభ్యర్థులను ఆ ప్రాంతంలోని పార్టీ క్రియాశీల సభ్యులే ఎంపిక చేస్తారు. ఉదా॥ అసెంబ్లీకి పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థిని ఆ నియోజక వర్గంలోని క్రియాశీల సభ్యుల రహస్యబాలట్ ద్వారా ఎంపిక చేస్తారు. ఇదే పద్ధతి స్థూలంగా అన్ని స్థాయిలకు వర్తిస్తుంది. అయితే మహిళలు, బలహీనవర్గాలు, మైనారిటీలకు ప్రాతినిథ్యం కల్పించడానికి వీలుగా చేసే ప్రత్యేక ఏర్పాట్ల పరిధిలో ఈ ఎంపిక జరుగుతుంది.

**5. సామాన్యుల పార్టీ :** పుట్టుకతో వివక్షతకు గురయ్యే దళితులు, మహిళలు, అలాగే బలహీనవర్గాలు ఆదివాసులూ, మైనారిటీలకు పార్టీలో నిర్ణయాధికారం వుండేలా నిబంధనావళిలోనే ఏర్పాట్లు చేశారు. పార్టీలో విధాన నిర్ణయాలు చేసే జనరల్ కౌన్సిలు, వర్కింగ్ కమిటీలలో మూడోవంతు స్థానాలను మహిళలకు, మూడోవంతు స్థానాలను ఇతర బడుగు వర్గాలకు నిర్దిష్టమైన కేటాయింపు వుంది.

**6. యువతరం పార్టీ :** కొత్త తరానికి కొత్త రాజకీయం అన్న నినాదాన్ని ఆచరణలో పెట్టడానికి వీలుగా పార్టీ జనరల్ కౌన్సిల్ లో 50 శాతం స్థానాలు విధిగా 40 ఏళ్ళు లోపువారికి దక్కేలా ఏర్పాట్లు చేసింది. ఒకవేళ జనరల్ కౌన్సిలులో అలాంటి వారు తగిన సంఖ్యలో ఎన్నిక కాకపోతే ఎన్నికైనవారిలో ఎక్కువ వయస్సుగలవారు ఆహ్వానితులుగా పరిగణించబడి ఆ స్థానాలలో యువతకు అవకాశం కల్పించాలని పార్టీ నిబంధనావళిలో నిర్దేశించబడింది.

## లోక్‌సత్తా పార్టీ ఎవరి కోసం

- ➔ విద్యా, ఉపాధి అవకాశాలు అందుకోలేక నిరాశతో ఎదురు చూస్తున్న యువతరం కోసం...
- ➔ పుట్టుకతో ఎవరైతే వివక్షకు గురి అవుతూ సమాజంలో ఎదిగే అవకాశాలు శాశ్వతంగా కోల్పోతున్నారో, ఆ దళితులు, బలహీనవర్గాల కోసం...
- ➔ సమాజంలో సగభాగంగా వుంటూ, పుట్టుకకు ముందు, పుట్టిన తర్వాత కూడా సమాన హక్కులు, అవకాశాలు పొందలేక పోతున్న మహిళలు కోసం...
- ➔ రాజకీయం కుళ్ళిపోయిందన్న నిరాశతో రాజకీయాలకి దూరమైన ప్రజానీకం కోసం...

## 'లోక్‌సత్తా పార్టీ' ఎందుకోసం?

- ➔ పుట్టిన ప్రతిబిడ్డకు ఉన్నత ప్రమాణాలు గల విద్యకోసం...
- ➔ అందరికీ అందుబాటులో వుండే ఆరోగ్యం కోసం...
- ➔ యువత ఉపాధి కోసం...
- ➔ గ్రామాలు, వ్యవసాయం అభివృద్ధి కోసం...
- ➔ పేదలకు స్వంత ఆస్తి కల్పించటం కోసం...
- ➔ పట్టణాలు, నగరాలలో (ప్రత్యేకించి పేదల నివసించే ప్రాంతాలు) మౌలిక వసతుల కల్పన కోసం ...

→ ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచటం కోసం...
→ మహిళల అభ్యున్నతి కోసం...
→ అసంఘటిత కార్మికుల అభివృద్ధి కోసం...
→ శాంతిభద్రతలు గల సురక్షిత సమాజం కోసం...
→ సామాజిక న్యాయం కోసం...
→ ప్రతి జిల్లాకి ఒక స్థానిక ప్రభుత్వం - రాష్ట్ర బడ్జెట్ లో జిల్లాల వారీ కేటాయింపులు మండలాలకి, పట్టణాలకి, గ్రామాలకి అధికారాలు, నిధులు, సిబ్బందిగల స్థానిక ప్రభుత్వాలు సాధించడం కోసం...
→ లక్షలాది కుటుంబాలను నాశనం చేస్తున్న మద్యపానాన్ని కఠినంగా నియంత్రించడం కోసం...
→ అవినీతి లేని పారదర్శకమైన, జవాబుదారీతనం గల సుపరిపాలన సాధించడం కోసం...
→ ధనబలం, కండబలం ప్రమేయం లేని నిజమైన ప్రజాస్వామ్యం కోసం...

## వలంటీర్లకు సూచనలు:

**ఇంటింటికీ తిరిగి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించే వలంటీర్లు ఈ క్రింది సూచనలు విధిగా పాటించాలి. (లోక్‌సత్తా పార్టీ సాహిత్యాన్ని, కరపత్రాలను పూర్తిగా చదివి అర్థం చేసుకోండి. శిక్షణలో మీరు తెలుసుకున్న విషయాలను బాగా గుర్తుంచుకోండి. ప్రజలు అడిగినప్పుడు సమాధానాలు చెప్పడానికి సిద్ధంగా వుండాలి.)**

1. ఇద్దరు లేక ముగ్గురుతో వుండే ఈ బృందం పని విభజన చేసుకోవాలి.
   - ఒకరు కరపత్రాల పంపిణీకి బాధ్యత తీసుకోవాలి.
   - ఒకరు సమాచార పత్రం పూర్తిచేసే బాధ్యత తీసుకోవాలి.
   - వలంటీర్లు విధిగా పార్టీ బాడ్జీలు ధరించాలి.
   - వలంటీర్లు ఎట్టి పరిస్థితులలోనూ కీచులాడుకోకూడదు.
   - ఒకరు వివరణ ఇస్తుంటే మరొకరు పోటీపడి వివరణ ఇవ్వకూడదు.
   - మీకు నిర్దేశించిన గ్రామం/వార్డులో అన్ని కుటుంబాలని కలవడం లక్ష్యంగా పెట్టుకోవాలి. వీలు కానప్పుడు అన్ని వర్గాల ప్రజలని కలిసే విధంగా ఇళ్ళను ఎంపిక చేసుకోండి.
2. మర్యాద పూర్వకంగా, హుందాగా వ్యవహరించాలి.
   - తలుపు తట్టడం లేదా కాలింగ్‌బెల్ ఒకసారి మోగించి కొంత సమయం వేచివుండాలి.
   - తలుపు తెరిచిన వారికి నమస్కారం చెయ్యండి.
   - ముందుగా మిమ్మల్ని మీరు పరిచయం చేసుకొని లోక్‌సత్తా కరపత్రం ఇవ్వాలి.
   - సమాచార సేకరణకు మూడు నాలుగు నిముషాలు సమయం ఇమ్మని కోరండి. వీలు కాదన్నవారితో ఎట్టి పరిస్థితులలోనూ వాదులాడ కూడదు.
   - వారు కూర్చోమని కోరినప్పుడే కూర్చోండి. మీరే చొరవ చేసుకుని కుర్చీలలో కూర్చునే ప్రయత్నం చెయ్యకండి.
   - కుటుంబ సభ్యులతో ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలి.
3. సమాచార పత్రం పూర్తిచేసేటప్పుడు వారి అభిప్రాయాలను మాత్రమే రికార్డు చెయ్యండి. మీ అభిప్రాయాలు రుద్దడానికి ప్రయత్నించకండి. సమాచారం ఇవ్వడానికి నిరాకరించిన అంశాలు ఉంటే వాటిని వదిలిపెట్టండి.
4. ప్రజలు అడిగే ప్రశ్నలలో మీకు తెల్సిన అంశాలు వుంటే చెప్పండి తెలియని విషయాలు వుంటే ఆ విషయం ప్రస్తుతానికి మీకు తెలియదని చెప్పండి. ఏదో ఒకటి చెప్పాలనే ఆదుర్దాతో తప్పులు చెయ్యకండి.
5. ఆ కుటుంబాలవారు మంచినీళ్ళుతప్ప ఏదైనా (టీ వగైరా) ఇస్తామంటే మర్యాద పూర్వకంగా వద్దని చెప్పండి. బలవంతం చేస్తే, తప్పనిసరి అనుకుంటే తీసుకోండి. కాని అందుకోసం వారి సమయాన్ని, మీ సమయాన్ని వృధాచెయ్యకండి.
6. మీరు వెళ్లిన ఇంట్లో వారి వస్తువులని, పూల మొక్కలని తాకకండి. లోపలికి వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు తప్పక గేటును యధాపూర్వస్థితిలో వేసిరావడం మర్చిపోకండి.

# ఎవరు ఏం చెయ్యాలి?

**1) జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్లు**

- జిల్లాలో అన్ని మున్సిపల్ పట్టణాలలో/మండలాలలో సన్నాహక కమిటీల ఎన్నిక పూర్తి చెయ్యాలి.

  ఈ ఏర్పాటు ఇంకా కానిచోట్ల ఆసక్తిగల సభ్యుల్ని ఆహ్వానించి వెంటనే సన్నాహక కమిటీలు ఏర్పాటు చెయ్యాలి. దీనికి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి.
- ప్రతి జిల్లాలో 1లక్ష కుటుంబాలను లేదా (5 లక్షల) ప్రజల్ని కలవడం లక్ష్యంగా పెట్టుకోవాలి.
- ప్రతి మండలానికి కనీసం 400 కుటుంబాలను కలవడం లక్ష్యంగా నిర్ణయించాలి.

  మున్సిపల్ పట్టణంలో లక్షలోపు జనాభా వుంటే 5000 కుటుంబాలు, అంతకుమించిన జనాభా వున్న పెద్ద పట్టణాలు, నగరాలలో కనీసం 10,000 కుటుంబాలను కలవడం లక్ష్యంగా పెట్టుకోవాలి.
- పార్టీలో చేరతామని ఆసక్తితో వ్యక్తిగత సమాచారపత్రం ఇచ్చిన వారందరూ ఈ కార్యక్రమంలో వలంటీర్లు. అందుచేత పట్టణ. మండలస్థాయిలో వీరందరినీ వలంటీర్ల శిక్షణకు విధిగా ఆహ్వానించాలి.

  కొత్తగా పార్టీలో చేరతామని వచ్చేవారిని కూడా వలంటీర్లుగా చేర్చుకోవాలి.
- ప్రతి పట్టణంలో, ప్రతి మండలంలో 50-60 మందికి తగ్గకుండా పార్టీలో సభ్యులుగా చేరగోరే వారికి శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చెయ్యాలి.
- జిల్లా సన్నాహక కమిటీ సభ్యులకు నిర్దిష్టంగా వివిధ మండలాల/పట్టణాల బాధ్యతలు అప్పగించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసే బాధ్యత జిల్లా కన్వీనర్లు తీసుకోవాలి.

  జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్ల, సభ్యుల పనితీరుకు ఈ కార్యక్రమంలో వారు నిర్వహించిన పాత్ర గీటురాయిగా వుంటుంది.

**2) మున్సిపల్ పట్టణ/మండల కన్వీనర్లు**

- పట్టణ/మండల కన్వీనర్లు తమ పట్టణ/మండలాలలో నవంబరు 1-12 తేదీలలోగా వలంటీర్ల శిక్షణ ఇచ్చే ఏర్పాటు చెయ్యాలి. ఇంతకు ముందు వ్యక్తిగత సమాచార పత్రాలు ఇచ్చిన వారందరినీ ఈ శిక్షణకు ఆహ్వానించాలి. కొత్తగా చేరగోరే వారిని ఆహ్వానించాలి. ఆసక్తిగల వారిని ఈ శిక్షణకు ఆహ్వానిస్తూ పత్రికాప్రకటనలు, కరపత్రాల పంపిణీ చెయ్యాలి.
- పట్టణంలో అన్ని వార్డులలో/మండలాలలో ఈ కార్యక్రమం జరగడానికి ఏర్పాట్లు చెయ్యాలి. ఒక వార్డులో హెచ్చుసభ్యులు వలంటీర్లుగా వస్తే వారికి సభ్యులు లేని వార్డులను గ్రామాలను కేటాయించి ఈ కార్యక్రమం నిర్వహించాలి.
- విద్యార్థులతో, మహిళలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మిగిలిపోయిన వార్డులలో/గ్రామాలలో ఈ కార్యక్రమ నిర్వహణకు వినియోగించాలి.
- ఇంటింటికీ తిరగడానికి అవకాశం లేని డాక్టర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, లెక్చరర్లకు ఈ కరపత్రాలు, సమాచార సేకరణ పత్రాలు ఇచ్చి తమ వద్దకు వచ్చే వారినుండి లేదా విద్యార్థుల నుండి సమాచారం సేకరించే విధంగా ఏర్పాట్లు చెయ్యాలి.
- గ్రామాలలో/వార్డులలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆసక్తితో ముందుకు వచ్చే యువతీ యువకుల్ని, స్వచ్ఛంద సంస్థల్ని, యువజన సంఘాల్ని సంప్రదించి వారికి నిర్దిష్టమైన ప్రాంతం కేటాయించి ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చెయ్యాలి.
- ఈ కార్యక్రమాలలో బాధ్యత తీసుకుని పనిచేసిన వలంటీర్ల జాబితాలను రూపొందించాలి.

## 3. రాష్ట్ర రిసోర్స్ పర్సన్లు: జిల్లాలలో శిక్షణకు వెళ్లే రాష్ట్ర రిసోర్స్ పర్సన్లు

- జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్లతో జిల్లాలో 'ముఖాముఖి' కార్యక్రమం అమలుకు కార్యాచరణ ప్రణాళిక మీద చర్చించాలి.
- శిక్షణలో కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు విధిగా ఒక గంట సమయాన్ని ప్రత్యేకంగా కేటాయించాలి.
- తాము వెళ్లే జిల్లాలో వున్న మున్సిపల్ పట్టణాలపేర్లు, మండలాల పేర్ల జాబితాను ముందే సేకరించుకుని తీసుకు వెళ్లాలి.
- జిల్లాలో శిక్షణ కొరకు వచ్చిన రిసోర్స్ పర్సన్లను ఇద్దరిని ఒక బృందంగా ఏర్పాటు చేసి వారికి మూడు/ నాలుగు పట్టణ మండల స్థాయి వలంటీర్ల శిక్షణ బాధ్యత అప్పగించాలి.
- ఏ తేదీల్లో ఏ మండం/పట్టణంలో వలంటీర్లకు శిక్షణ ఇస్తారో ఆ వివరాలు రాష్ట్ర రిసోర్స్ పర్సన్లు పట్టికలో రాసుకోవాలి. ఆ కాపీని రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపించాలి.
- జిల్లాలో వివిధ మండలాలలో జరిగే శిక్షణకు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ల తోడ్పాటును జిల్లా కన్వీనర్లు కోరినప్పుడు వారి వీలునుబట్టి తోడ్పాటును అందించాలి.

## 4. జిల్లా రిసోర్స్ పర్సన్లు:

- మున్సిపల్ పట్టణాలలో, మండలాలలో వలంటీర్ల శిక్షణకు వెళ్లే జిల్లా రిసోర్స్పర్సన్లు విధిగా మండల/పట్టణ కన్వీనర్లతో అక్కడ కార్యాచరణ ప్రణాళికమీద చర్చించాలి.
- తాము వెళ్లే పట్టణంలో వార్డుల సంఖ్య/మండలంలోని గ్రామ పంచాయతీల పేర్లను రిసోర్స్ పర్సన్లు ముందుగా సేకరించి పెట్టుకోవాలి.
- శిక్షణకు వచ్చిన వారిలో ఇంటింటికీ తిరిగే వలంటీర్లను ఇద్దరు లేదా ముగ్గురిని ఒక బృందంగా ఏర్పాటు చెయ్యాలి. ఈ వలంటీర్ల బృందాలు ఏవార్డులలో/ఏ గ్రామాలలో కార్యక్రమం చేసేది నిర్దిష్టంగా ఏర్పాటు చెయ్యాలి.
- డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు తదితరులు ఇంటింటికీ తిరిగే అవకాశం లేనివారి పేర్లు నమోదు చేసుకుని వారికి ఎన్ని ఫారాలు ఇచ్చింది రాయాలి.
- విద్యార్థులతో, మహిళలతో ఇతరత్రా కలసివచ్చే బృందాలు వుంటే వాటిని రూపొందించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి.
- ఈ కార్యాచరణ ప్రణాళిక ప్రతిని విధిగా జిల్లా కేంద్రానికి అందించాల్సిన బాధ్యత జిల్లా రిసోర్స్ పర్సన్లది. అందుచేత రిసోర్స్ పర్సన్లు ఎంత ఆలస్యమైనా కార్యాచరణ ప్రణాళిక సమగ్రంగా రూపొందించకుండా, నిర్దిష్టమైన బాధ్యతలు, లక్ష్యాలు నిర్ణయించకుండా రాకూడదు.
- శిక్షణలో ఉపన్యాసాలు ఇవ్వడంకంటే కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధానం. దానిని అందరూ గుర్తించాలి.